# ధర్మరాజు

## పాలకూర సీతాలత

ద్వాపర యుగం నాటి ధర్మరాజుకు జూదం అంటే మోజు. ఈ కలియుగ ధర్మరాజు, మన కథానాయకుడు అనే మిష్టర్ ధర్మరాజుకు పేకాటపైమోజు. ఆఫీసుగానే కనీసం వో రెండు గంటలు మిత్రుల్తో పేకాట ఆడిగానీ ఇల్లుచేరడు. అతని అర్ధాంగి నీరజకు అదంటే ఒళ్ళుమంట. ఇంట్లో వాగ్యుద్ధాల ఎందుకని ఆలోచించి తమ పేకాటకు కాక వేరే అత్యవసరమయిన పనిమీద వెళ్లానని అబద్ధం ఆడేస్తాడు. ఈ ధర్మరాజుకు నోరు విప్పితే చాలు, అబద్ధాలు, ఆ ధర్మరాజు జీవితం మొత్తానికి ఒకేఒక్క అబద్ధం ఆడేడంటారు అశ్వద్ధామ వధ సమయంలో. ఈ ధర్మరాజు ఒక్కనిజం కూడా చెప్తాడా అనిపిస్తుంది.

ఆ రోజు వుదయం తొమ్మిది గంటలు అయినా నిద్రలేవ లేదు ధర్మరాజు. నీరజ కూడా లేవలేదు. ఆ క్రితం రాత్రి పేకాట ఆడిన తర్వాత మిత్రుల బలవంతం వల్ల సెకెండ్ షో చూసేడు. సెకండ్ షో చూడ్డం పెద్ద పాపం కాదు. కానీ నీరజ అడిగితే ఆ నిజం చెప్పడు.

"నిన్న బాగా ఆలస్యం అయ్యిందేం?" అంది నీరజ కాఫీ తాగుతున్న ధర్మరాజుతో.

"మా కొల్లీగ్ కూతురికి సీరియస్ గా వుంటే హాస్పటల్లో ఎడ్మిట్ చేశారు. అతనికీ సహాయంగా అంతసేపూ వుండి పోయాను...." అన్నాడు.

నీరజ తత్వం సరిగ్గా చెప్పలేం. భర్త అంటే అభిమానమే కాని అప్పుడప్పుడు పెద్ద గొంతుకతో అరుస్తూ వుంటుంది. అదంటే చికాకు మరి: అందుకే ఆమెకు దూరంగా వుంటాడు. ఒకసారి ఆమెను సినిమాకు తీసుకుని వెళ్లాడు. ఆ సినిమా అంత బాగోలేదు.

"పెట బ్రహ్మాండమైన చిత్రం అని బోర్డు పెట్టాడు. అంటే అబద్ధాలాడి మనల్ని దోచుకున్నాడన్నమాట. పదండి, వెళ్లి కొట్లాటపెట్టుకుందాం. సినిమామనకు నచ్చలేదు కనుక డబ్బులు వాపసు చెయ్యమని అడుగుదాం.... అంది నీరజ. "అలా చెయ్యకు.... నువ్వనడు...." అన్నాడు.

అసలే ఆమెగొంతు పెద్దది. అందులో కోపంలో వుంది. కనుక గట్టిగా సణగడం ఆరంభించింది. చుట్టు ప్రక్కల నల్గురికీ ఈ విషయం తెల్సి నవ్వారు. తలకొట్టి నట్లయింది ధర్మరాజుకి. ఆ రోజే నిర్ణయించుకున్నాడు భార్యను ఎక్కడికీ తీసుకుని వెళ్ళకూడదని.

సినిమాకు వెళ్ళలేదని చెప్పడం ఆ రోజుకి మొదటి అబద్ధం. నిద్రమంచం ఎక్కేలోగా ఇంకెన్ని అబద్ధాలు ఆడతాడో చూడాలి మరి.

పేపరువాడు వచ్చి పేపరు ఇచ్చాడు.

"ఏమండీ! క్రితం నెల బిల్లు ఇంకా ఇయ్యలేదు మీరు...." అన్నాడు.

"భలేవాడివోయ్! నిన్న సాయంత్రం ఆఫీసునుంచి వస్తూ మీ దుకాణానికి వచ్చాను డబ్బు ఇచ్చెయ్యాలని. కానీ మీ యజమాని లేడు. ఆ డబ్బు మరో స్నేహితుడికి అప్పుగా ఇచ్చాను, పాపం చాలా అవసరంలో వుంటేను.... సర్లే... రెండు మూడు రోజుల్లో బిల్లుఇచ్చేస్తాన్లే.." అన్నాడు చాలా సాధారణంగా.

అది కూడా అబద్ధమే. చేతిలో డబ్బు లేక అలా చెప్పాడు.

ధర్మరాజులో ఒక ప్రత్యేకత వుంది అబద్ధం ఆడుతున్నప్పుడు అది నిజమే అన్నంత సీరియస్‌గా చెప్తాడు. ముఖంలో కలవరం వుండదు. ఎదుటి వాడు నమ్మి తీరాల్సిందే మరి!

స్నానం చేశాక భోజనం చేస్తూ అన్నాడు.

"ఇదేమిటి? కూరవండ లేదేం? ఆః కాయ, పులుసుతో సరిపెట్టుతున్నావు?"

ముక్కు వొక్కసారి ఎగబీల్చి అంది నీరజ.

"మన పరువు అలామండుతోంది మరి నిన్న కూరగాయల దుకాణానికి వెళ్లాను. 'ఇప్పటికే యాభై రూపాయలు బాకీ. మనం అది తీరిస్తే కానీ కూరగాయలు ఇయ్యను' అన్నాడు.... మీరు ఆ వెధవ పేకాట ఆడి డబ్బులు పోగొట్టుకునే బదులు. ఆ బాకీలు తీర్చరాదూ?" గతుక్కుమన్నాడు... పోతోంది.... తన పరువు పోతోంది....



తనకి పేకాటలో నష్టం వస్తున్నట్లు భార్యకి తెల్సిపోయింది.

"నువ్వు దుకాణానికి వెళ్ళినప్పుడు అక్కడ అసలు వాడు వున్నాడా? లేకవాడి కొడుకా?" అడిగేడు మంచి నీళ్లు తాగి.

కొడుకే వున్నాడు...."

ఇక విజృంభించాడు.

"వాడు కుర్ర వెధవ... అందుకే వాడికి తెలియలేదు. మొన్ననే బాకీ తీర్చడానికి వెళ్లాను. దుకాణంలో తండ్రి వున్నాడు. అతడు ఏమన్నాడో తెలుసా?....

"తెలియదు"

"అయ్యా ధర్మరాజు గారూ! ఆ డబ్బులు మీ దగ్గరే వుంచండి, బ్యాంకుల్లో వున్నాయని అనుకుంటాను. నా దగ్గర వుంటే ఖర్చు అయిపోతాయి. కనుక మీరే వుంచుకోండి.... అవసరం అయినప్పుడు నేనే అడుగుతాను అన్నాను. నేను వద్దన్నా కూడా బలవంతంగా నా జేబులో వుంచాడు. ఈ విషయం ఆ కొడుక్కు తెలియక అలా అన్నాడు కాబోలు. వుండు.... సాయంత్రం ఆ వెధవని కడిగి పారేస్తాను, వెధవని ..." అంటూ మరికాస్త ఆవకాయ కలుపుకున్నాడు అన్నంలో, అది తన కోపాన్ని ప్రదర్శించే తీరు అన్నట్టుగా.

అదంతా నిజమే కాబోలునని నమ్మింది పిచ్చి నీరజ.

అదంతా కట్టుకథ. అందుకే దుకాణములో వున్నది ఎవరని అడిగేడు. తండ్రి కనుక వుంటే కొడుకు డబ్బులు ఇయ్యవద్దన్నాడనీ, కొడుకుగనుక వుంటే తండ్రే డబ్బులు ఇయ్యవద్దన్నాడనీ చెప్పడానికే అలా అడిగేడు ఆ రకంగానే అబద్ధంఆడి తన పరువు నిలుపుకున్నాడు.

ఆఫీసుకు వెళ్ళడానికి బస్సు ఎక్కాడు. కండక్టరు వచ్చి అడిగాడు. "టికెట్ సార్" "పాస్...." అని చెప్పాడు. కండక్టర్ ముందుకు వెళ్ళిపోయాడు.

తనకు పాస్ లేకపోయినా అబద్ధం చెప్పాడు. ఆఫీసులకు ఆ వేళలో బస్సులు చాలా రష్‌గా వుంటాయి, ఆ హడావుడిలో పాస్ తీసి చూపించమని అడిగే కండక్టర్లు చాలా తక్కువ. ఒక వేళ అడిగితే అందుకు మరో అబద్ధం సిద్ధంగా వుంచుకున్నాడు జేబులు తడుముకుని

"ఓ.... సారీ.... తొందరలో పాస్ తీసుకురావడం మర్చిపోయాను.... సరే.... టిక్కట్టు ఇయ్యండి.... నా దగ్గర నిజంగానే పాస్ వున్నా, మీకు చూపించలేకపోవడం నా తప్పే. మీరు మాత్రం నమ్మడం కష్టమే కదా!...." అంటూ డబ్బులు తీస్తాడు.

తన గొంతులోని సిన్సిరియారిటీ నమ్మి కండక్టరు వదిలేసినా వదిలేస్తాడు. లేకపోతే మరి టిక్కట్టు తీసుకోవడమే.

ఆఫీసు ముందు బస్సుదిగాడు. అప్పటికే పదినిమిషాల ఆలస్యం అయ్యింది. అయినా తొందర పడకుండా ఒక కిళ్ళీతిని సిగరెట్ పూర్తిగా కాల్చుకుని, ఒక ఫ్రెండుతో పావుగంట హస్కుకొట్టి సెక్షనులోకి నడిచాడు,

అప్పటికే అటెండెన్సు రిజిష్టరు ఆఫీసరు దగ్గరకు వెళ్ళిపోయింది.

అయినా చింతించకుండా, "రిజిష్టర్లో సంతకం చేసివస్తాను...." అని పక్కసీటు వాడికి చెప్పి ఆఫీసరుగదిలోకి వెళ్లాడు.


*With best compl mento from :*

Phone : 33034

**HOTEL RAJDOOT**

**Non - Veg. & Veg. Restaurant**

6-1-91/19, Secretariat Road
HYDERABAD - 500 004

విషయం తెల్సుకుని "ఎందుకు ఆలస్యం అయ్యింది" అని అడిగేడ ఆఫీసరు.

"నేను వచ్చి తిన్నగా "బి" సెక్షన్‌కి వెళ్లాను. అక్కడున్నించివొకఫైలు తెచ్చాను. నిన్న మీరు ఇచ్చిన లెటర్లో ఆఫైలు వివరాలు కావాలి. ఆ "బి" సెక్షన్ గ్రౌండ్ ఫ్లోర్లో వుందికదా? అది తీసుకుని వచ్చేసరికి ఈ టైము అయ్యింది. ప్యూన్‌తో చెప్పి ఫైలు తెప్పించుకుంటే ఆలస్యం అవుతుందని, ఆఫైలు నేనే తెచ్చుకున్నాను. ఇందులో పెద్ద డిగ్నిటీ ఫీలవ్వేందుకు ఏముందండీ? వీలైనంత త్వరగా పేపర్లు డిస్పాచ్ చెయ్యాలని అలా చేశాను. అందుకే కొంచెం ఆలస్యమయింది...." అన్నాడు.

అది అబద్ధం అని ఆ ఆఫీసర్‌కు తెలియదు.

"వెరీగుడ్....... అందరు నీలాగే వుండాలి. అప్పుడే మన ఆఫీసుకి మంచి పేరు వస్తుంది...." అని మెచ్చుకుంటూ అటెండెన్సు రిజిష్టర్ ముందుకు తోశాడు.

"థ్యాంక్యూసార్...." అని సంతకం పెట్టి, మరొకసారి నమస్కారం చేసి వచ్చేశాడు.

"గురుడు ఆలస్యం అయినందుకు మండి పడ్డాడా?" అని అడిగాడు కాలింగ్ కోదండరాం.

"ఒక చిన్న అబద్ధంతో గురుడ్ని ఐస్ చేశాను. మెచ్చుకున్నాడు........" అన్నాడు ధర్మరాజు సీట్లోకూర్చుంటూ.

ఒక అరగంట పోయాకా కోదండరాం అన్నాడు.

"గురూ. కొంచెం పనివుంది.... ఒక గంటలో వస్తాను. ఈలోగా ఎవరైనా...."

"పర్వాలేదు భాయీ. నువ్వువెళ్లు.... ఎవరువచ్చి అడిగినా, ఎపుడు వచ్చి అడిగినా రెండు నిముషాల క్రితమే వెళ్లావనీ, వచ్చేస్తావని చెప్తానులే...." అని అభయం ఇచ్చాడు.

"థ్యాంక్స్ గురూ. నువ్వు అబద్ధం ఆడితే ఎంతటివాడైనా నమ్మేస్తాడు. నేను వెళ్తాను...." అని వెళ్లిపోయాడు కోదండరాం.

ఒక అరగంటసేపు పని చేశాడు. ఆతర్వాత ఇక పని చెయ్యాబుద్ధి కాలేదు. కోదండరాం వచ్చేదాకా తను వెళ్ళలేడు. బలవంతంగా కూర్చున్నాడు.

సరిగ్గా పన్నెండు గంటలకు వచ్చేడు కోదండరాం. అమ్మయ్య.... ఇక తను వెళ్ళవచ్చు. సెక్షనాఫీసరు సీతాపతి దగ్గరకు వెళ్ళి-

" 'సి' సెక్షన్లో పనుంది....సొంతపని కాదులెండి....ఆఫీసుపనే....వెళ్తున్నాను.." అంటూ బైట పడ్డాడు. సీతాపతి ఏదో చెప్పబోతుంటే. అది అబ్జెక్షన్ అయి వుంటుందని నమ్మి ఆ మాటలు వినకుండా బైటకు పరుగుతీశాడు. తిన్నగా కాంటీన్‌కు వెళ్లి వేడి వేడిగావున్న బజ్జీలుతిని. టీ త్రాగాడు.

డబ్బులు అడిగాడు కేంటీన్‌వాడు.

"నీ లోనుకాగితం నా దగ్గరేవుంది దానిసంగతి త్వరగా చూడమంటావా. వద్దా?" అన్నాడు.

"బాబ్బాబూ. అదేదో కాస్త తొందరగా అయ్యేలా చూడండి. డబ్బు చాలా అవసరం...." అన్నాడు వాడు.


With best complimen s from :

Satyam Process

PRISM OF PEERLESS QUALITY

COLOUR BLOCK MAKERS AND COMMERCIAL ARTISTS

6-1 108/6, Lakdikapul
Hyderabad-500 004
Phone : 33970

With best compliments from :

Udaya Enterprises

PROFILE FOR PERFECTION

COLOUR CARTONS, BOX MAKERS
&
QUALITY PRINTERS

11-4-668/669, Hanuman Temple, Red Hills,
HYDERABAD-500 004
Phone : 220522

"నీకు ఆ డబ్బు అవసరం అయితే నేను బిల్లు ఇచ్చే అవసరం వుండ కూడదు...." అన్నాడు ధర్మరాజు.

"అలాగే కానీండి బాబూ. ఈ మాత్రం ఎడ్జస్టు చెయ్యలే?" అన్నాడు ధీమాగా.

ఆ టిఫిను ఖర్చు వాడు పెట్టుకోడు, ఎక్కడో మాయ చేస్తాడు.

నిజానికి ఆ కాంటీన్ వాడి లోను కాగితం ఇంకా ధర్మరాజు దగ్గరకు రాలేదు. ఏదో మాటల్లో లోనుకోసం కాగితం పెట్టినట్లు వాడే చెప్పాడు. అది గుర్తుండి ఇప్పుడు బెదిరించి, ఈ టిఫెన్ తినేశాడు.

ఒంటిగంట అయ్యింది రెండు వరకూ ఎలాగూ లంచ్ బ్రేకే కనుక అంతవరకూ సీట్లోకి వెళ్ళనక్కర్లేదు. ఆ టైములో బజార్లోకి వెళ్ళి తన మిత్రుడి దుకాణంలో మరో ఇద్దర్ని కలుపుకుని పేకాట ఆడేడు. రెండున్నరకు సీట్లోకి వచ్చాడు.

"నువ్వు 'పి' సెక్షన్లో బ్రహ్మానందం కోసమేనా వెళ్ళింది?.... అతను నువ్వటు వెళ్ళగానే నీకోసం ఇటువచ్చాడు. ఒంటి గంటదాకా ఇక్కడే వున్నాడు........" అన్నాడు సీతాపతి.

"ఓహో! అందుకేనా వాడు సీట్లో లేనిది. ఎక్కడికో వెళ్ళాడు కాబోలని వాడికోసం నేను అక్కడే వెయిట్ చేస్తూ వుండిపోయాను. ఇక్కడికి వచ్చాడని తెలిస్తే నేను వెంటనే వచ్చేవాడిని. సర్లెండి. ఇప్పుడు వెళ్ళివస్తాను........" అంటూ లేచాడు.

"తర్వాత వెళ్లు.... ముందు ఈ ఫైలు చూడు. ఆఫీసర్ గారికి అయిదు గంటల కల్లా మేటర్ అందించాలి" అంటూ ఒక ఫైలు అందించాడు ధర్మరాజుకి.

ఇక తప్పేట్లు లేదని అందుకున్నాడు ఫైలు. కానీ పనిచెయ్యాలని లేదు. ఏదో ఒక అబద్ధం చెప్పి పని ఎగ్గొట్టాలి. ఎలాగ?

ఫైలు తీసుకుని చదవసాగాడు.

"46వ పేజీ నంబరువున్న లెటర్ రిఫర్ చెయ్యమని వుంది. ఆ 46వ పేజీ తీసేసి డ్రాయర్లో పడేశాడు.

"ఈ ఫైలు డీల్ చెయ్యడం నావల్ల కాదు...." అన్నాడు.

ఎందుకన్నట్లుగా చూశాడు సీతాపతి.

"రిఫర్ చెయ్యాల్సి లెటర్ ఇందులో లేదు. ఇంకేం చెయ్యను?...." అంటూ ఫైలు చూపించాడు.

కంగారు పడుతూ ఫైలంతా అటూ, ఇటూ వెతికి చూశాడు సీతాపతి.

లెటర్ లేదు. అది చాలా ఇంపార్టెంట్ లెటర్. అది కనిపించకపోతే ఆఫీసరు తన ప్రాణాలు తీస్తాడు. డీలింగ్ క్లర్క్ మీద తోక తొక్కిన త్రాచులాగ లేచాడు. కనిపించని ఆ లెటర్ కోసం ఆ ఇద్దరూ వెతకసాగారు.

చేతులు దులుపుకుని కూర్చున్నాడు ధర్మరాజు.

టైము నాలుగు అవుతోంది. ఆఫీసరు దగ్గరకు వెళ్ళాడు.

"సీతాపతిగారు తన రేషన్ కార్డు గురించి కొంచెం కనుక్కోమన్నారుసార్. నేను అలా వెళ్లివస్తాను...." అన్నాడు.


అన్ని రకముల

ప్రింటింగు పేపర్లు

బోర్డులు

కాలికో క్లాత్

మరియు

ప్రింటింగ్ ఇంకులు

నరసమైన ధరలకు దొరుకు చోటు

**LIBERTY PAPER STORES**

35, Anderson Street, Madras - 600 001.

Phone : 39729

ఆయన సరే అన్నాకా బైటపడ్డాడు.

సీతపతిగారి దగ్గరకు వచ్చి.

''ఆఫీసరుగారు వాళ్ల అమ్మాయి సీటు విషయంగురించి నన్ను కాలేజీకి వెళ్లి రమ్మన్నారు. నేను వెళ్లివస్తాను........'' అన్నాడు. కేవలం ఇన్ఫర్మేషన్ కోసం చెప్పినట్లు.

"మరి, ఆ ఫైలు సంగతి....'' నీళ్ళు నమిలాడు సీతాపతి.

''"ముందు ఆ లెటర్ సంగతి చూడండి. అది దొరికేకా అంత అర్జంటయితే మీరే డీల్‌చేసెయ్యండి. ఆయన చెప్పిన పని ఆ ఫైలుకంటే ముఖ్యంకదా!'' అన్నాడు.

"సరే, వెళ్లునాయనా!........ తప్పుతుందా?.... నా తంటాలు ఏవో నేను పడుతానులే.'' అన్నాడు కాస్త విసుగ్గా.

"ఎందుకండీ అంతవిసుగు? నేనేదో నాపనిమీద వెళ్తున్నట్లు మాట్లాడతారేం? పోన్లెండి.... వెళ్ళను.... ఎందుకువెళ్లలేదని ఆయన అడిగితే మీరు వెళ్ళనియ్యలేదని చెప్తాను...." అన్నాడు సీట్లోకూర్చుంటు.

''ఎందుకు నాయనా అంతగొడవ?.. వెళ్లు.... తక్షణం వెళ్లు.... ఆయన వెళ్ళమని అంటే కాదని నేను ఎలా అనగలను?....'' అన్నాడు ధర్మరాజు చెప్పినదంతా నిజమే అని సిన్సియర్‌గానమ్మి.

''అయితే నేను వెళ్తున్నాను....'' అని బయలు దేరాడు. తను దాచేసిన కాగితం ఆ డీలింగ్‌క్లర్క్‌ చేతిలోపెట్టి, ఏం చెయ్యాలో నెమ్మదిగా చెప్పి.

ధర్మరాజు వెళ్లిపోయకా పదినిముషాల తర్వాత ఆక్లర్క్‌ ''అరే'' ఆ లెటర్ ఇక్కడేవుందే....'' అన్నాడు తన టేబుల్ మీది కాగితాల మధ్యలోంచి దాన్నితీసి. సీతాపతి గించుకున్నాడు.

''ఒక్కడికీ పనిలో శ్రద్ధలేదు.... అన్నింటికీ నేనే చావాలి.... అయ్యగారికి సమాధానం చెప్పుకోవాలి...."

ఆ లెటర్ ఫైల్లోవుంచి, ఆ కేసు డీల్ చేస్తూ కూర్చున్నాడు. అయిదు గంటలకు ఆఫీసరు గదిలోకి ఆ ఫైలు తీసుకెళ్లాడు.

ఆయన దాన్ని చూస్తూ-

''గుడ్.... ఇన్ఫర్మేషన్ ఇందులో రాసేరన్నమాట... ఓహో.... ఈ ఫైలు స్వయంగా మీరే డీల్ చేశారే........'' అన్నాడు రైటింగ్ గుర్తుపట్టి.

మాట్లాడలేదు సీతాపతి.

"నేనుగాక ఇంకెవరుచేస్తారు? ఫైలేమో అర్జంటు అంటిరి. ఆ ధర్మరాజునేమో మీరు స్వంతపనికి నియోగిస్తిరి. చచ్చినట్లు నేనే చేశాను ఆపని...." అనుకున్నాడు.

''అవునుమరి! ధర్మరాజును తన స్వంతపనికోసం పంపిచాడు. ఫైలేమో అర్జంటు. అందుకే స్వయంగా డీల్ చేశాడు. చెయ్యక తప్పుతుందామరి?" అని అనుకున్నాడు ఆఫీసరు.

ఆఫీసు అయిపోయింది. అందరూ బైట పడ్డారు,

మార్కెట్‌దగ్గర ధర్మరాజు కన్పించాడు సీతాపతికి.

''ఏంబాబూ! ఆఫీసరుగారి పని అయ్యిందా?'' అడిగేడు.

''లేదండీ.... మళ్ళీ ఇంకోసారి వెళ్లాలి రేపు వెళ్తాను....'' అన్నాడు.


# సౌందర్యలహరి

(శ్రీ జగద్గురు శంకర భగవత్పాదుల విరచితము)


శ్రీ చదలువాడ జయరామశాస్త్రి గారి ఆంధ్ర టీకా తాత్పర్య విశేషవ్యాఖ్య, ఆయా శ్లోకముల వెంట యంత్రములు వాని పూజాదిక ప్రక్రియలు, భావనోపనిషత్తు, దానికి వివరణము, దేవిస్తోత్ర పంచకములును, భూమికలో దేవ్యుపాసనా ప్రాముఖ్యము, మంత్ర యంత్ర రహస్యములు పూర్వపక్ష సిద్ధాంతాద్యనేక విషయములు, భారతీయ సంస్కృతి, విజ్ఞానము, శ్రీ శంకరాచార్యుల యొక్కయు, వ్యాఖ్యాతలోల్ల లక్ష్మీ రుని యొక్కయు చరిత్రలతో ప్రకటితము.

శ్రీ బాపుగారి త్రివర్ణ ముఖచిత్రముతో ; ప్లాస్టిక్ కవరుతో ; వెల 45-00. 40-00లు M.O. ద్వారా పంపిన మిగత రు. 5-00 లకు వి.పి.పి ద్వారా గ్రంథమును పంపగలము.

ప్రతులకు :

శ్రీ అరుణా బుక్ హౌస్

103 నారాయణ ముదలివీధి, మద్రాసు-600001




మరో పదినిముషాల తర్వాత ఆఫీసరే కలిశాడు.

"ఏమయ్యా? సీతాపతి గారి పని అయ్యిందా?" అన్నాడు.

లేదుసార్...... మళ్ళీ ఇంకోసారి వెళ్లాల్సివుంది. బహుశా రేపు వెళ్తాను....

ఒప్పుకున్నాక పని పూర్తిచేసి తీరాలి కదా...." అన్నాడు.

అవునన్నట్టు తలవూపి వెళ్లిపోయాడు ఆయన.

ఆ తర్వాత దారి పొడవునా క్రిందపాక హోటల్లో టీ తాగాడు. అదే అతని ఫైవ్ స్టార్ హోటల్.

ఆ తర్వాత డబ్బులివ్వకుండా స్టైలుగా బయటకు వచ్చేస్తుంటే హోటల్ వాడు "బాబూ, డబ్బులు...." అన్నాడు.

"ఒరేయ్, వాగన్నా! నా దగ్గర డబ్బులు లేక నీకు ఇవ్వటం లేదు అని నువ్వు అనుకుంటే అది తప్పురా. నా దగ్గర వున్నవి అన్నీ వంద రూపాయల కాగితాలే. నీ దగ్గర చిల్లర వుండదని తెల్సు. అందుకే ఇవ్వలేదు. రేపు ఎప్పుడో ఇస్తాన్లే...."

అంటూ మరో రెండడుగులు వేసి-

"కాదంటే ఇచ్చేస్తాను ఇప్పుడే, చిల్లర ఉందామరి?" అంటూ జేబులో చెయ్యి పెట్టాడు. ఆ హోటల్‌వాడు నిజంగా చిల్లర వుందని అంటే అతను చేతిని బైటకు తీసినప్పుడు వచ్చేవి చిత్తు కాగితాలు తప్ప, వందకాగితాలు కావు. అందుకే అతడు జవాబు చెప్పేదాకా చేతిని జేబులోనే వుంచాడు.

"సర్లేబాబూ! రేపియ్యండి.... నా దగ్గర అంత చిల్లర ఏదీ?...." అన్నాడు హోటల్‌వాడు.

"అందుకే కదా, డబ్బులు ఇవ్వలేదు...." అంటూ బైటపడ్డాడు.

రోడ్డు మీదకు వచ్చాకా అతని పేకాట మిత్రుడు పరాంకుశం కన్పించాడు.

"ఒరేయ్, వెతకబోయిన తీగా! మీ ఇంటికే వస్తున్నాను, పేకాడుకుందాం—" అన్నాడు ధర్మరాజు,

"ఈ రోజు ప్రోగ్రాంలో చిన్నమార్పు. రాత్రి ఎనిమిది గంటలకు కూర్చుందాం ఆటకి. ఈలోగా నువ్వుఇంటివెళ్లి భోజనం చేసి వచ్చెయ్యి. నాకొంచెం పనివుంది. అది చూసుకుని వస్తాను...." అన్నాడు పరాంకుశం.

సరేనంటూ తలవూపాడు.

ఇల్లుచేరాడు. సావిట్లో కొడుకు కృష్ణా రాసు చదువుకుంటూ కన్పించాడు. వాడినొక చూపు చూడాలని అన్పించిది—

"ఏరా! ఈ మధ్య నువ్వు బొత్తిగా చదవటం లేదట. నీ క్లాసుటీచరు కైలాసం గారు ఇందాకా కన్పించి చెప్పారు నాతో. కొంచెం ఒళ్లు దగ్గరుంచుకుని కాస్త శ్రద్ధగా చదువు...." అన్నాడు దబయింపుగా ఒక అబద్ధం చెప్పేస్తూ. వాడు ఆశ్చర్యపోయాడు.

"అదేంటి నాన్నా! ఆయన అలా అన్నారా? అన్నింట్లోనూ నాకు తొంభై కంటె ఎక్కువ మార్కులు వచ్చి క్లాసులో ఫస్టు అయ్యానని నన్ను ఇందాకనే మెచ్చుకున్నారే! 'వెరీగుడ్' అని అన్నారే? ... కావాలంటే చూడు నా ప్రోగెస్‌రిపోర్ట్... చూసి సంతకం చెయ్యి. ఈ రోజేఇచ్చారు దీన్ని...." అంటూ ప్రోగ్రెస్ రిపోర్టు తీసి ఇచ్చాడు.

వాడు చెప్పింది నిజమే ఫస్టురాంకు వచ్చాడు. లెక్కల్లో నూటికినూరు. మిగతా సబ్జక్టులలో తొంభై పైనే, కొడుకు అంత బాగా చదువుతున్న సంతోషం కన్నా తన అబద్ధం తేలిపోయిందన్న బాధే ఎక్కువైంది, అయినా సరిపుచ్చుకుంటూ-

"ఒరేయ్! టీచర్లు అలాగే అంటారు. అందుకే ఆయన నాతోనూ అలాగేలన్నాడు. మంచి విద్యార్థిముందు పొడిగితే ఆ విద్యార్థికి ఎక్కడ గర్వం వచ్చేస్తుందో" అని అలా చెప్పారు.... పోన్లే.... నిజం ఏమిటో నేను తెల్సుకున్నాను కదా!...." అనేశాడు.

ఆ తర్వాత భార్యతో అన్నాడు.

"భోజనం చేసి అలా బైటకువెళ్లాలి"

"ఎందుకండీ?" అంది.

"ఏంలేదు.... కొంచెం మా ఫ్రెండు కొడిక్కి వొంట్లో బాగోలేదు. అతన్ని బహుశా హాస్పిటల్లో చేర్పించాల్సిరావచ్చు. కొంచెం అతనికి సాయంగా వుండాలి..."

"మీరు ఇలా అందరి గొడవలూ పట్టించుకుంటూ ఇంట్లో వుండనే వుండరు...." అంది కొంచెం నిష్ఠూరంగా.

"చూడు నీరజా; మానవ జన్మఎత్తినందుకు కాస్త పరోపకార బుద్ధి ఉండాలి. ఒకళ్లు కష్టపడుతుంటే చేతనైన సహాయం చెయ్యాలి. అంతేగానీ నాకెందుకు పోనిద్దూ అని కూర్చుంటే ఎలా? మనుష్యులకి, జంతువులకీ ఇక తేడా ఏముంటుంది? చెప్పు...."

అని అడిగేడు సూటిగా.

మాట్లాడలేదు నీరజ. అది ఆమె బలహీనత అని తెల్సు ధర్మరాజుకి.

అందుకే అందుకున్నాడు.

"నేనైతే అలాగే అనుకుంటాను. పరోపకారమే పరమ ధర్మమని భావిస్తాను. అందుకే నేను నాపని మీద కంటే ఇతరుల పనిమీదే ఎక్కువ తిరుగు తుంటాను. అది నీకు నచ్చకపోతే నేను ఏంచెయ్యను? నేను చేస్తున్నది మంచి అని తెల్సు. అదే నువ్వు గుర్తించమని కోరుతున్నాను. అంతే...."

భర్త చెప్పేదంతా నిజమే అని నమ్మి

తుంది నీరజ. పైగా ఆమె 'నాలుగు స్తంభాలాట' సినిమా కూడా చూడలేదు. కనుక ఆమెకు 'సుత్తి' అంటే ఏమిటో తెలియదు. తను సుత్తి వేయించుకున్నట్టు కూడా తెలియదు.

"సరేలెండి.... మీధోరణి మీదే పరి.... పదండి.... అన్నం వడ్డిస్తాను...." అంటూ లోపలకు వెళ్ళిపోయింది.

సన్నగా నవ్వుకుంటూ వెళ్ళి భోజనం చేశాడు,

"నాన్నా! నాకు నోట్ బుక్స్ కావాలని నిన్ననే చెప్పాను. తెచ్చుకుందుకు నాకు డబ్బులు ఇయ్యలేదు. నువ్వూ తేలేదు...." అన్నాడు కొడుకు.

"ఈ ఊళ్లో అసలు ఏ కొట్లోనూ కూడా అవి లేవట. నాలుగైదు షాపుల్లో అడిగాను తర్వాత కొనుక్కోవచ్చులే...." అన్నాడు ఆనాటి అబద్ధాల సంఖ్యకు మరో ఒకటి చేరుస్తూ.

అందులో అబద్ధం ఆడవలసినంత అవసరం లేదు. మర్చిపోయానని చెప్పవచ్చు. కానీ అలా చెప్పడు. అల మర్చిపోవడం తన తప్పు కనుక దానిని బైట పెట్టుకోడు. అబద్ధం ఆడైనా తన గొప్ప నిలుపుకుంటాడు,

"నాన్నా ధర్మరాజు పాత్రమీద వ్యాసం రాయమన్నారు. కొంచెం చెప్తావా ఫేటరు?" అడిగేడు.

"ఏముంది? అతడు శాంత మూర్తి. ధర్మాత్ముడు. కోపం ఎరుగని వాడు. సత్యవంతుడు. జీవితంలో ఒకే ఒక అబద్ధం ఆడేడు" అన్నాడు,

"కాదు...నేను ఆ ఒక్క అబద్ధం కూడా ఆడను. కాబట్టి నాలాగ కాదు...." అన్నాడు. అతను అబద్ధం ఆడనని చెబుతున్నది అబద్ధమేనని ఎరుగడు ఆ పుత్రుడు.

"సరే... నేను వెళ్తున్నాను...." అని బైటపడ్డాడు.

ఇంతట్లో ఆఫీసుప్యూన్ ఎదురయ్యాడు.

"పని ఏంటో తెలియదుగానీ ఇంట్లో వున్నారో లేరో అని చూడమన్నారు సీతాపతిగారు...."

"ఇంట్లో అయితే లేను. నీకు రోడ్డు మీద కలిశాను కదా! అసలు ఆయన నాకు కన్పించనే లేదని ఒక అబద్ధం చెప్పు. నేను అత్యవసరమైన పనిమీద బైటకు వెళ్తున్నాను...." అని చెప్పి ముందుకు సాగిపోయాడు.

ఇంతలో ధర్మరాజుకి అప్పు ఇచ్చిన ఆనందమూర్తి కలిసేడు.

"నాకు డబ్బు అవసరం పడింది.ఎలాగైనా ఆ రొండొందలూ ఇచ్చెయ్యి. ఆఫీసులో కలవనా? ఇంట్లోనా?—" అన్నాడు.

"నువ్వు ఎక్కడ వచ్చినా లాభంలేదు. ఎందుకంటే నేను ఊళ్లో ఉండను. రేపు పొద్దున్నే బయలుదేరి మా మావగారి ఊరు వెళ్తున్నాను. ఆయనకు వంట్లో బాగో లేదుట. వైరొచ్చింది. నేను నీ దగ్గరకే బయలు దేరాను మరో రెండు వందలు అడగాలని.... అయితే ఇయ్యలేవన్నమాట...." అన్నాడు ఆరోగ్యంగా వున్న మామగారికి అనారోగ్యం తెచ్చిపెట్టి.

దాంతో భయపడి పోయేడు ఆనందమూర్తి.


పుస్తకం అందంగా, దృఢంగా, మన్నికగా నిలవాలంటే

బైండింగ్‌కి మమ్మల్ని సంప్రదించండి.

# పరమేశ్వర్ బైండింగ్ వర్క్స్

**1-3-196, చిక్కడపల్లి, హైద్రాబాద్-20.**

దీపావళి ప్రత్యేక సంచికలు జ్యోతి, జాగ్రతి, క్రోక్విల్

బైండింగ్ మా పద్దే!!

"అయితే సరే. ఊర్నించి రాగానే ఆ రెండు వందలు ఇయ్యడానికి ప్రయత్నించు.... వస్తాను" అని వెళ్ళిపోయాడు.

అప్పు ఇచ్చిన వాడినే భయపెట్టగల్గినందుకు గర్విస్తూ ముందుకు సాగిపోయాడు. అనుకున్నట్లుగా పేకాటలో కూర్చున్నాడు.

పన్నెండు గంటల సమయంలో మూడు రూపాయలు పోగొట్టుకుని నీరసంగా ఇల్లు చేరి నిద్రపోయాడు.

ఆ నిద్రలో ఒక చిన్నకల...

ధర్మరాజు చచ్చిపోయాడు. అతన్ని తీసుకువెళ్ళడానిక్కి యమ భటులు వచ్చారు. ఆ భటులను చూడగానే భయపడలేదు. ఎందుకంటే వాళ్ళని చాలా సార్లు సినిమాలలో చూశాడు.

అతని మీదకు పాశం విసిరి పదమన్నారు.

"అక్కర్లేదు. నేనేం పారిపోను. పాశం తీసెయ్యండి.... మీతో వేవస్తాను" అన్నాడు చికాగ్గా.

వాళ్ళు వినలేదు. అలాగే తీసుకు వెళ్ళి యముడి ముందు నిలబెట్టారు

"చిత్ర గుప్తా.....వీడిసంగతిచూడు." అన్నాడు యముడు.

"అయ్యా. జీవితమంత అబద్ధాలే చెప్పాడు. అన్ని రకాల నరకయాతనలూ ఇతనికి విధించాలి. నోరు విప్పితే అబద్ధం...." అన్నాడు చిత్రగుప్తుడు.

"వీడిని కాగే నూనెలో వెయ్యండి. రంపాలతోకొయ్యండి" అన్నాడుయముడు.

"ఆగండి.. చిత్రగుప్తుడుగారూ.. నేను ఒక నిజం చెప్పినట్టుగుర్తు.... మీరు నోట్ చేసుకోలేదేమో.... మళ్ళీచూడండి...." అన్నాడు, ధర్మరాజు.

చిత్రగుప్తుడు చిట్టాతిరగేశి-"అవును.. ఒకేఒక్కసారి చెప్పావు.... ఒకసారినీ భార్య ఎక్కడికి వెళ్తున్నావని నిన్ను అడిగితే ఆఫీసుకని నిజం చెప్పావు అంతే." అన్నాడు.

మరి దాని ఫలితం?...."

"స్వర్గ దర్శనం. పాండవాగ్రజుడైన ధర్మరాజు ఒక అబద్ధం ఆడినందుకు నరక దర్శన ప్రాప్తి కల్గింది. అలాగే నువ్వు ఒక్కనిజం చెప్పినందుకు స్వర్గ దర్శన ప్రాప్తి కల్గుతుంది..." అన్నాడు యముడు.

"అయితే ముందునాకు స్వర్గదర్శన భాగ్యం కల్గించండి. ఆ తర్వాత నరకానికి వచ్చి బాధలు అనుభవిస్తాను...." అన్నాడు ధర్మరాజు,

సరేనని అతన్ని స్వర్గం పంపించారు.

అక్కడ స్వర్గంలో ఏదో పని మీద వచ్చాడేమో "విష్ణుమూర్తి" వున్నాడు.

విష్ణుమూర్తిని చూస్తే ఎక్కడో చూసినట్లు అన్పించింది ధర్మరాజుకి. ఆలోచించాడు. అప్పుడు గుర్తువచ్చింది. యన్.టి. రామారావుని చాలా సినిమాల్లో విష్ణువుగా చూశాడు. ఈ విష్ణువు కూడా అచ్చం యన్టీ ఆర్ లాగే వున్నాడు. అందుకే ఎక్కడో చూసినట్లు అన్పించింది. చేతులు జోడించి ఒకదండకం పాడేశాడు. విష్ణుమూర్తి అభయహస్తం చూపిస్తూ చిరునవ్వుతో నిలబడ్డాడు,

ఆ తర్వాత యమభటులు "పద పోదాం ..." అన్నారు.

ఎక్కడికన్నాడు. నరకానికి అన్నారు. ఎందుకన్నాడు. పాపాలు చేశావు కనుక అన్నారు.

నేను పాపాలు చేశాను కానీ నాపాపాలు అన్నీ నశించాయి. నేనిప్పుడు పూర్తిగా పుణ్యాత్ముడిని. నాకు స్వర్గవాసమే ఇక మీరు వెళ్ళండిక...."

"అదెలా?" అడిగేరు వాళ్ళు.

విష్ణుదర్శనం వల్ల సర్వపాపాలూ నాశనం అవుతాయని వేదాలు వల్లిస్తున్నాయి. పురాణాలు ఘోషిస్తున్నాయి. ఆర్యులు వక్కాణిస్తున్నారు. అది నిజం. ఈరోజు నా విష్ణుసందర్శనం వల్ల సర్వపాపాలూ పోయాయి: ఇప్పుడు నేను నెంబర్ వన్ పుణ్యాత్ముడు. కావాలంటే భగవాన్నుడిని అడగండి" అన్నాడు.

"అవును. అదినిజమే...." అన్నాడు విష్ణుమూర్తి భగవద్గీత చదువుతున్న ఘంటసాల టోన్‌తో.

"సర్వ ప్రపంచానికీ ఆధారమైన నేను అతని పాపాలు పోగొట్టాను. అతడ్ని పునీతుడ్ని చేశాను...." అన్నాడు కుడి చేత్తో ఆశీర్వదిస్తూ.

"అయితే మమ్మల్ని వెళ్ళమంటారా? ఇతన్ని మీరు స్వర్గంలో వుంచేసుకున్నారని యమధర్మరాజుగారితో చెప్పమంటారా?" అని అడిగేరు యమదూతలు.

అవును అన్నట్లుగా తలవూపాడు ఆ లీలామానుష వేషధారి.

తిరిగి వెళ్ళిపోయారు వాళ్ళు.

థాంక్యూ.... థాంక్యూ సార్...." అన్నాడు ధర్మరాజు.

"ఇట్స్ ఆల్‌రైట్...." అన్నాడు విష్ణుమూర్తి.

స్వర్గసుఖాలు అనుభవించేడుధర్మరాజు. కలచెదిరి పోయింది.

ధర్మరాజు కి స్వర్గంలభించే మార్గం దొరికి పోయింది. జీవితమంతా ఎన్ని అబద్ధాలు ఆడినా పర్వాలేదు. కనీసం ఒకటే నిజం చెప్పినా చాలు.

అదేమంత పెద్ద కష్టంగా అన్పించలేదు.

ఎవరైనా భోజనం చేశావా? అని అడిగితే దానికి జవాబు నిజమే చెప్పవచ్చు. చేస్తే చేశాననీ, లేకపోతే చెయ్యలేదనీ.

రేపు ఆఫీసులో తను కాంటీన్‌కు వెళ్ళి వస్తుండగా తన మిత్రుడు కోదండరాం తనను "కేంటీన్ నుంచే వస్తున్నావా?" అని అడగమనాలి.

అప్పుడు తను "అవును...." అని నిజమే చెప్తాడు,

తన జీవితానికంతా ఆ ఒక్క నిజం చాలు.

ఆ మర్నాడు ఉదయం ఉత్సాహంతో లేచాడు ధర్మరాజు, తానురోజూ తలపెట్టే అబద్ధాల యజ్ఞంని వీలైనంత తొందరలో మొదలు పెట్టాలని.

ఇంతలో నీరజవచ్చి- "ఏమండీ: లేచారాలేదా?.... అనిఅడిగింది.

నిజానికి లేచే వున్నాడు, కానీ అబద్ధాలు చెప్పే బుద్ధితో

"అబ్బే! నేను ఇంకా లేవలేదు..... నిద్రపోతూనే వున్నాను.... "అని జవాబు ఇచ్చి ముసుగు తన్ని ముడుచుకుని పడుకున్నాడు. ★

[ఈ కథ అబద్ధాలు చెప్పడాన్ని ప్రోత్సహించడం కోసం రాయలేదు. అబద్ధాలు ఆడకుండా బ్రతకలేని పాడు రోజులు వచ్చాయని గుర్తు చెయ్యడానిక్కి, అవసరం లేక పోయినా అబద్ధాలు ఆడేవాళ్ళ కను విప్పుకే రాయడం జరిగింది.

—రచయిత.]